ప్రాణాంతక హైవే

నెల్లూరు, వైఎస్సార్ జిల్లా సరిహద్దు నుంచి ఆత్మకూరు వరకు 50 కి.మీ.కుపైగా ఉన్న 67వ జాతీయ రహదారి ప్రయాణికులు, వాహనదారుల పాలిట ప్రాణాంతకంగా మారింది. నందవరం, పొంగూరుకండ్రిక, అచ్చమాంబగుడి, మర్రిపాడు, కదిరినాయుడు పల్లి సమీపంలో రహదారి పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది. ఆయా ప్రాంతాల్లో తరచూ వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. భారీ వాహనాలు అయితే అదుపు తప్పి బోల్తా పడుతున్నాయి. మధ్యలో ఉండే వంతెన సైతం ప్రమాదభరితంగా ఉంది.



మోడల్ స్కూల్ సమీపంలో 67వ నంబరు జాతీయ రహదారికి ఇరువైపులా పెరిగిన ముళ్ల చెట్లు

అనునిత్యం ప్రమాదాలు

- అచ్చమాంబ గుడి సమీపంలో రోడ్డు అధ్వానం
- నందవరం మోడల్ స్కూల్ వద్ద విస్తరించిన ముళ్ల చెట్లు
- శిథిల స్థితిలో కేతామన్నేరువాగుపై బ్రిడ్జి



అచ్చమాంబ గుడి సమీపంలో తారురోడ్డు కుంగి అర అడుగు లోతటు గాడి పడిన ప్రదేశం



నందవరం జంక్షన్ నుంచి ఉదయగిరి వైపు వెళ్లే రోడ్డుకి ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్లచెట్లు

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): నెల్లూరు– ముంబయి జాతీయ రహదారిలో ఆత్మకూరు నుంచి వైఎస్సార్ జిల్లా సరిహద్దు వరకు జాతీయ రహదారి అడుగడుగునా రహదారి ప్రమాదభరితంగా ఉంది. ముఖ్యంగా నెల్లూరు–ఆత్మకూరు వైపు నుంచి ఉదయగిరికి వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు నందవరం కూడలి వద్ద 67వ నంబరు జాతీయ రహదారి నుంచి చీలిపోవాల్సి ఉంటుంది. ఈ ప్రాంతంలో ఉదయగిరి వైపు వెళ్లే రోడ్డు పరిస్థితి మరింతగా దారుణంగా ఉంది. జాతీయ రహదారి కంటే ఉదయగిరి వెళ్లే రోడ్డు రెండు అడుగుల మేర గుంతలు పడ్డాయి. వాహనాలు రాకపోకలు సాగించే క్రమంలో అతికష్టం మీద ప్రయాణించాల్సి వస్తుంది. ఎదురుగా వస్తున్న వాహనాలు గమనించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. నందవరం–ఉదయగిరి మధ్య 30 గ్రామాల ప్రజలు అను నిత్యం ఆర్టీసీ బస్సులు, తమ సొంత వాహనాల్లో ఆత్మకూరు, నెల్లూరు వైపు రాకపోకలు సాగిస్తుంటారు. అతి ప్రధానమైన ఈ కూడలిల్లో జాతీయ రహదారి విస్తరణ సమయంలో నిర్మాణ ప్రమాణాలు పాటించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడున్నారు. అచ్చమాంబగుడి సమీపంలో తారు రోడ్డు వాహనాలు టైర్లు తిరిగే భాగంలో సుమారు అర అడుగు లోతులో గాడి పడడంతో ద్విచక్ర వాహనదారులు ఎదురుగా వస్తున్న వాహనాలు మలుపు తిప్పే సమయంలో తాము నడుపుతున్న వాహనాలను అదుపు చేయలేక భయభ్రాంతులకు గురవుతున్నారు. నందవరం మోడల్ స్కూల్ సమీపంలో జాతీయ రహదారి ఇరువైపులా ముళ్లచెట్లు ఏపుగా పెరిగిపోయి రోడ్డు మార్జిన్ వరకు విస్తరించడంతో బస్సుల్లో ప్రయాణించే వారికి సైతం ముళ్లకంప తగులుకుంటూ బాధపడాల్సి వస్తుంది.

పగుళ్లిచ్చిన వంతెన స్లాబులు

కదిరినాయుడుపల్లి వద్ద కేతామన్నేరువాగుపై నిర్మించిన బ్రిడ్జి స్లాబులు జాయింట్ల వద్ద పగుళ్లిచ్చి గుంతలు పడడంతో ఆ మార్గాన ప్రయాణించే వాహనదారులు భారీ కుదుపులకు గురవుతున్నారు. ఆత్మకూరు ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో ఏడాది క్రితం ఓ వంతెనకు రంధ్రాలు పడగా ఇనుప డివైడర్లను ఆ రంధ్రానికి అడ్డుగా పెట్టి ఇప్పటికీ పనులు చేయకపోవడం జాతీయ రహదారుల శాఖ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా ఉంది. జిల్లా సరిహద్దు నుంచి ఆత్మకూరు వరకు ఉన్న రహదారి మార్జిన్లు, మలుపులు తెలియజేస్తూ వేసిన తెల్లమార్జిన్ చాలా చోట్ల కనిపించకుండా పోవడంతో రెండు వరసల జాతీయ రహదారి పై ప్రయాణించే వాహనదారులు రద్దీగా ఉండే సమయంలో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి స్వల్పకాలిక పనులు చేసేందుకు నియమించిన కాంట్రాక్టర్ ఏడాదికోసారి తూతూ మంత్రంగా పనులు చేసి బిల్లులు చేయించుకోవడం మినహా రోడ్డు భద్రతపై దృష్టి సారించిన దాఖలాలులేవని విమర్శలు ఉన్నాయి. ఈ విషయమై నెల్లూరు జాతీయ రహదారుల విభాగం పీడీ దినేష్గోయల్ను వివరణ కోరగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

క్లుప్తంగా

నేత్రపర్వంగా నగర సంకీర్తన



నగరసంకీర్తనలో బిలకూట క్షేత్రం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

బిట్రగుంట: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంలో సమరసతా సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నగర సంకీర్తన కార్యక్రమం కనుల పండువగా సాగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు సంప్రదాయరీతిలో కాషాయ వస్త్రధారణలో గోవిందనామస్మరణ చేస్తూ కొండచుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం క్షేత్రవాసి ప్రసన్న వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సమావేశంలో హైదరాబాద్కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు అనంతలక్ష్మి, నెల్లూరు దత్తాత్రేయమఠానికి చెందిన మాతా అనంతానంద గిరి స్వామిని, అఖిలభారత సహ ధర్మ జాగరణ్ ప్రముఖ్ శ్యాం కుమార్ తదితరులు ప్రసంగించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే విక్రమ్రెడ్డి అభినందనలు



ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి

ఆత్మకూరు: ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలుగా ఎంపికైన స్థానిక ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదివారం శుభాభినందనలు తెలిపారు. వారు ఎన్నికై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అభినందించారు. అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపాలిటీతో పాటు మండలాల్లో ప్రాధాన్యత క్రమంలో ప్రణాళిక మేరకు పనులు చేయిస్తున్నట్లు సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

మెట్ట ప్రాంత అభివృద్ధిపై పాలకులు దృష్టి పెట్టాలి



మాట్లాడుతున్న విజయ కుమార్

ఉదయగిరి: ఉదయగిరి,ఆత్మకూరు నియోజకవర్గాల్లో మెట్ట ప్రాంతాలపై పాలకులు ప్రత్యేక దృష్టి పెట్టి పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని కోరుతూ వచ్చే నెల 2వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజేయ్ కుమార్ తెలిపారు. ఆయన ఆదివారం ఉదయగిరిలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లా పునర్విభజనలో పరిశ్రమలు ఎక్కువగా తిరుపతి జిల్లా పరిధిలోకి వెళ్లడంతో యువకులకు ఉద్యోగావకాశాలు తగ్గాయన్నారు. ఉదయగిరిలో ఉన్న వైద్యశాలను అప్గ్రేడ్ చేసి వైద్య సేవలు పెంచాలన్నారు. ఉదయగిరి–బవండగాని పల్లి ఘాట్ రోడ్డును త్వరగా పూర్తి చేసి కొండకింద పల్లెలకు రవాణా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, సీపీయం నేతలు కాకు వెంకయ్య, మల్లికార్జున, కె.రమణయ్య తదితరులు ఉన్నారు.

మత సామరస్యంగా గణపతి నిమజ్జనం



వినాయకుడి నిమజ్జనంలో హిందూ, ముస్లింలు

అల్లూరు: స్థానిక కోనేటి సెంటర్లో ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జనాన్ని 7వ రోజు ఆదివారం మత సామరస్యంగా వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా హిందూ, ముస్లింలు కలిసి ఇక్కడ ఘనంగా వినాయక చవితిని నిర్వహిస్తారు. డీజే, తీన్మార్, భారీ బాణసంచాలతో నిమజ్జనం స్థానిక కలుజుల వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు షేక్ బాబు, షేక్ జంషీర్, రమణయ్య, వెంకటేశ్వర్లు, విక్కి, సతీష్, రాజీ, ప్రసాద్, కార్తీక్, శ్రీను, షేక్ మహ్మద్, షేక్ మస్తాన్, షేక్ సలీమ్, వినోద్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి టీడీపీ నేతల దురాగతాలు

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి

కావలి: దగదర్తి మండలంలో సుమారు 3 వేల మంది పేదలకు ఇంటి పట్టాలు, పక్కా గృహాలు దక్కకుండా కోర్టు కేసులతో అడ్డుకున్న టీడీపీ నాయకుల దురాగతాలను ప్రజలకు చెప్పాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్కుమార్రెడ్డి సర్పంచ్లకు, ఎంపీటీసీలకు సూచించారు. దగదర్తి మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఆదివారం ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్నాయుడు అధ్యక్షతన జరిగింది. ఎంపీటీసీలు, సర్పంచ్లు తమ గ్రామాల్లో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ప్రభుత్వపరంగా అండగా ఉండాలని చేసిన ప్రయత్నాలను టీడీపీ నాయకులు కోర్టుల్లో కేసులు వేసి నిలిపివేశారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ నాయకులు పేదలు కడుపులు కొట్టి అడ్డంగా దోచుకున్నారని, ఇప్పుడు అధికారం లేకపోవడంతో దోచుకోవడానికి సాధ్యం కాక పేదలకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన పథకాలు అందకుండా రాక్షసులుగా అడ్డుకుంటున్నారన్నారు. ప్రజలకు సేవ చేసే వారే రాజకీయాల్లో ఉండాలని, టీడీపీ నాయకులు ప్రజలను దోచుకోవడం, అడ్డుకోవడం వంటి నీచమైన దారుణాలకు పాల్పడడం అనేది సంస్కృతిగా అలవర్చుకున్నారన్నారు. అందుకే టీడీపీ నాయకులు రాజకీయాల్లోనే ఉండాల్సిన వ్యక్తులు కాదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాల ప్రజల్లో వెలకట్టలేని సంతోషాన్ని నింపుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. వైఎస్ జగన్ ప్రజా సంకల్ప పాదయాత్ర, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారని గుర్తు చేశారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తూ విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ప్రజలకు మంచి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. ప్రతి పేదవాడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే గొప్ప ఆశయంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఆయా గృహాల్లో ఆరోగ్యసేవలు గురించి ఆరా తీసి అవి అవసరమైన వారిని గుర్తిస్తారన్నారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రతి రోజూ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తారన్నారు. వారికి 14 రకాల వైద్యసేవలు అందిస్తామని, 105 రకాల మందులను ఉచితంగా అందిస్తామని వివరించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డిదని, వైఎస్ జగన్ మరో రెండు అడుగులు ముందుకు వేసి విలేజ్ క్లినిక్లు, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్తో తండ్రిని మించిన తనయుడుగా పేరు తెచ్చుకున్నారన్నారు. ముఖ్యంగా కోవిడ్ వంటి సంక్షోభాన్ని ఎదుర్కొని దేశంలోనే అత్యుమ సేవలు అందించేలా ఏపీని నిలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటసీలు, గ్రామ స్థాయి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గ్రామ కొలను ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న మేకపాటి రాజగోపాల్రెడ్డి

గ్రామ కొలను నిర్మాణానికి భూమి పూజ

కొండాపురం: మండలంలోని తూర్పు ఎర్రబల్లిలో ఉన్న ఇరిగేషన్ చెరువు ఆధునికీకరణ, తూము, కట్ట మరమ్మతులు, గ్రామ కొలను ఏర్పాటు నిర్మాణ పనులకు ఆదివారం ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్రెడ్డి భూమి పూజ నిర్వహించారు. తొలుత వేద పండితులు పూర్ణకుంభంతో మేకపాటికి ఘనస్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్, ఎన్ఆర్ఈజీఎస్ సంయుక్త నిధులు రూ.85 లక్షల నిధులతో ఈ పనులు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలో 45 ఇరిగేషన్ చెరువులు ఉండగా తొలి దశలో ఈ పనులు ఎర్రబల్లి చెరువుకు గతంలో మంజూరైనట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రైతుల ప్రయోజనార్థం అనేక పథకాల్లో భాగంగా చెరువుల అభివృద్ధికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఆయన ప్రభుత్వంలో సకాలంలో వర్షాలు కురుసి రైతులకు మేలు జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర, గుడవళ్లూరు సొసైటీ అధ్యక్షుడు కర్నం శ్రీనివాసులరెడ్డి, గరిమెనపెంట సొసైటీ డైరెక్టర్ పిన్నిక కొండయ్య, స్థానిక సర్పంచ్ బండారు ఏశమ్మ, ఎంపీటీసీ దారా హైమావతి, మాజీ ఎంపీటీసీ బొడ్డు మాధవరెడ్డి, చింతలదేవి ఎంపీటీసీ కొండలరావు, వైఎస్సార్సీపీ నాయకులు ఉండేల నాగిరెడ్డి, చినకొండయ్య, బండారు చంద్ర, మురళీ, పబ్బరాజు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన మెకానిక్ల నూతన కార్యవర్గం

ఆత్మకూరు: ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో ద్విచక్ర వాహనాల మెకానిక్ల అసోసియేషన్ ఏర్పాటు అభినందనీయమని ఎంవీఐ ఎం.రాములు అన్నారు. పట్టణంలోని త్రికోటేశ్వర కల్యాణ మండపంలో ఆదివారం నియోజకవర్గంలోని అన్ని మండలాల ద్విచక్ర వాహన మెకానిక్ల అసోసియేషన్ను ఏర్పాటు చేశారు. ఎంవీఐ రాములు మాట్లాడుతూ మెకానిక్ అసోసియేషన్కు తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించిన క్రమంలో ప్రభుత్వ పరంగా వారికి రావాల్సిన ఆర్థిక సాయాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తొలుత మెకానిక్లు అందరూ ద్విచక్ర వాహనాల్లో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా మతీన్, జమీర్, మునీర్, అన్వర్భాషా, హసీన్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంవీఐ రాములు, డాక్టర్ జే ప్రణీత్కుమార్ సభ్యులకు ఐడీ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూవీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎస్ కాంతయ్య, కార్యదర్శి షేక్ అన్వర్బాషా పాల్గొన్నారు.



కార్యవర్గ సభ్యులకు ఐడీ కార్డులు అందజేస్తున్న ఎంవీఐ రాములు, డాక్టర్ ప్రణీత్

అక్షర చైతన్యం పరీక్షకు 920 మంది హాజరు



మహిమలూరు పాఠశాలలో అక్షర చైతన్యం పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంఈఓ నజీర్

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలంలోని 32 కేంద్రాల్లోఆదివారం వయోజనులకు పరీక్షలు నిర్వహించగా 941 మందికి 920 మంది హాజరయ్యారని ఎంఈఓ–2 ధనలక్ష్మి తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో వయోజనులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేశామని, పరీక్షలు రాసిన వారిలో ఆశాజనకమైన పురోగతి గుర్తించామని తెలిపారు.

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు మండలంలో ఆదివారం 23 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 409 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా, 384 మంది పరీక్షలకు హాజరయ్యారని ఆత్మకూరు ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, ఎంఈఓ నజీర్బాషా తెలిపారు.

సంగం: మండలంలో ఆదివారం అక్షర చైతన్యం–2 కార్యక్రమలో భాగంగా 29 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. 1,806 మంది వయోజనులు పరీక్షలు రాశారు. ఈ పరీక్షలను ఎంఈఓ–1, 2 జానకీరాం, మల్లయ్య తనిఖీ చేశారు.

చేజర్ల: మండలంలోని 28 సెంటర్లలో ఆదివారం జరిగిన వయోజన విద్య పరీక్షకు 432 మంది హాజరైనట్లు ఎంఈఓ–2 మస్తానయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కళాధర్ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

అనంతసాగరంలో

అనంతసాగరంలోని 46 కేంద్రాల్లో ఆదివారం జరిగిన వయోజన విద్య పరీక్షకు 85.86 శాతం మంది హాజరైనట్లు ఎంఈఓలు ఎం.బాలకృష్ణారెడ్డి, కే ప్రభాకర్రెడ్డి తెలిపారు. మండలంలోని 2,370 మంది వయోజనులు ఉండగా 2,035 మంది హాజరు 335 మంది గైర్హాజరయ్యారు. హెచ్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

వింజమూరు(ఉదయగిరి): వింజమూరు సచివాలయం–2 పరిధిలో సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రేవునూరు శ్రీనివాసులురెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్రెడ్డి పాల్గొనే ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఆటో పరికరాల చోరీ

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): తను తన ఇంటి బయట నిలిపి ఉన్న ఆటోలో గుర్తుతెలియని వ్యక్తులు పరికరాలు శనివారం రాత్రి చోరీ చేశారని మర్రిపాడు మాజీ సర్పంచ్ కన్నెమరకల వెంగయ్య తెలిపారు. దశాబ్దకాలంగా తాను క్రీస్తు బోధనలు చేసుకుంటూ ఆధ్యాత్మిక సేవలో ఉన్నానని, క్రీస్తు సేవకులను ప్రార్థనా మందిరాలకు తరలించేందుకు దాతలు తనకు ఆటో సమకూర్చగా క్రీస్తు సేవకులు సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు.

నేడు రక్తదాన శిబిరం

జలదంకి: భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం బీజేవైఎం ఆధ్వర్యంలో జలదంకి బస్టాండ్ సెంటర్లో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం రాష్ట్ర సోషల్ మీడియా కో–కన్వీనర్ వడ్డే శ్రీనాథ్రెడ్డి ఆదివారం తెలిపారు. రక్తదాతలు మరొకరికి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.

ధ్యానంతో ఆరోగ్యం

చేజర్ల: ప్రతి ఒక్కరూ ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని కోదండ రామాపురం పిరమిడ్ మాస్టర్ చాగం మహేశ్వర అన్నారు. ఆదివారం మండలంలోని పులనీళ్లపల్లిలోని వెంకయ్యస్వామి ఆశ్రమంలో ధ్యానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ధ్యానం సర్వ రోగ నివారిణి అని, మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా పిరమిడ్ మాస్టర్ను సన్మానించారు.

బహిరంగ చర్చకు పత్తా లేని టీడీపీ నేతలు



కలిగిరిలో టీడీపీ నాయకులతో బహిరంగ చర్చకు సిద్ధమైన మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి

కలిగిరి: టీడీపీ నేతలు సవాల్ విసరి.. ఆ సవాల్కే కట్టుబడకుండా పలాయనం చిత్తగించిన వైనం కలిగిరిలో ఆదివారం చోటు చేసుకుంది. రాజకీయ ఉనికి కోసం వైఎస్సార్సీపీపై నిరాధారణ ఆరోపణలు చేయడం, నిరూపించమంటే పత్తాలేకుండా పారిపోవడం సిగ్గు చేటని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కాటం రవీంద్రారెడ్డి దుయ్యబట్టారు. ఆదివారం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ టీడీపీ నాయకులు వైఎస్సార్సీపీ హయాంలో అవినీతి జరిగిందని, వ్యక్తిగతంగా తనపై ఆరోపణలు చేస్తూ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసరారన్నారు. తాము ఏ సమయంలో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన స్కిల్ స్కాంలో జరిగిన అవినీతి, టీడీపీ ప్రభుత్వ హయాంలో మండలంలో జరిగిన అవినీతి, టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు కలిగిరి పీఏసీఎస్లో పాల్పడిన అవినీతి బహిరంగ చర్చకు రావాలన్నారు. తనపై చేసిన విమర్శలు, బహిరంగ చర్చకు టీడీపీ నేతలు సవాల్ విసిరారన్నారు. ఆ సవాల్ను స్వీకరించి ఆదివారం బహిరంగ చర్చకు సిద్ధమై టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి దుకాణం పక్కనే రచ్చబండ వద్ద బహిరంగ చర్చకు రావాలని వచ్చినా.. టీడీపీ నాయకులు ఎవరూ ముందుకు రాలేదన్నారు. పలువురు మీడియా ప్రతినిధులు బహిరంగ చర్చకు వైఎస్సార్సీపీ సిద్ధంగా ఉన్నారని, టీడీపీ నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన సమాధానాలు దాట వేయడం విశేషం. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల యూత్ కన్వీనర్ కోడూరు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుద్దల మోహన్, స్థానిక నాయకులు మూలి రాధాకృష్ణారెడ్డి, బండారు మనోహర్, సుద్దల శ్రీను, బండారు మల్లికార్జున్, నిశ్శంకర శ్రీను, జనార్దన్రెడ్డి, ప్రసాద్రెడ్డి, మాల్యాద్రిరెడ్డి, ఖాజామెయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా నిమజ్జనోత్సవాలు



వింజమూరులో నిమజ్జన వేడుకలు



పొంగూరులో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు



అనంతసాగరం మండలం సోమశిలలో నిమజ్జనానికి బయలు దేరిన వినాయకుడు

ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గంలో ఆదివారం ఏడు రోజు గణేష్ నిమజ్జనోత్సవాలను యువకులు కోలాహలంగా నిర్వహించారు. చవితి వేడుకలు ప్రారంభమైన నాటి నుంచి మూడో రోజు, ఐదో రోజు, ఏడు రోజు విగ్రహాలను స్థానిక కమిటీలు ఎంతో ఆనందోత్సాహాలతో నిర్వహించారు. మరికొన్ని చోట్ల 11వ రోజు ఈ నిర్వహించనున్నారు. ఉదయగిరి, వింజమూరు పట్టణాల్లో ఆదివారం నిమజ్జనోత్సవాల్లో యువకులు డీజేలు, బ్యాండ్ మేళాలతో చిందులు, డ్యాన్స్లు వేస్తూ ఈ వేడుకలు నిర్వహించారు. యువతి యవకులుతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పొంగూరు దళితవాడలో..

ఆత్మకూరురూరల్(మర్రిపాడు): మర్రిపాడు మండలం పొంగూరు దళితవాడలో వినాయకచవితి సందర్భంగా విశేష పూజలందుకున్న గణనాథుడి నిమజ్జనోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. కులమతాలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనడం విశేషం. నిర్వాహకులు పండరీ భజన, అన్నదానం ఏర్పాటు చేశారు. తప్పెట్ల మోత, బాణసంచా సందడితో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి స్వామి వారికి నైవేద్యాలు సమర్పించుకున్నారు.

కొనసాగిన నిమజ్జనాలు

చేజర్ల: మండలంలలోని ఆదివారం వినాయకుడికి పూజలు ముగించుకుని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, అనంతరం వినాయక నిమజ్జనాలు కొనసాగాయి. చేజర్లలోని ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మేళ తాళాల మధ్య నిమజ్జన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. టీకేపాడు గణేష్ వద్ద నివేదించిన లడ్డూను అన్నలూరు రామ్మూర్తినాయుడు రూ.31 వేలకు దక్కించుకొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.

అనంతసాగరంలో

మండలంలోని పలుచోట్ల వినాయచవితి పూజలు నిర్వహించి, అనంతరం ఉట్టి కార్యక్రమం నిర్వహించి వినాయక నిమజ్జనాలు చేశారు. సోమశిలలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం మేళతాళాల మధ్య పెన్నానదిలో వినాయకుడి నిమజ్జనం చేశారు.